జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 15-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 275 పేజీలు: 4 వెల : రూ.7





# భేష్

## సెంట్రల్ క్రైం స్టేషన్.. పనితీరు..

* మెరుగుపడిన సీసీఎస్ పనితీరు
* గతంలో కన్నా బాగా పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది
* కేసుల దర్యాప్తు, చోరీ కేసుల్లో రికవరీ మరింత వేగం
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పుణ్యమే



**శ్రీకాకుళం క్రైం, మార్చి 14 (వార్త):** జిల్లా కేంద్రంలోని సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్)లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరు గతంలో కన్నా మెరుగుపడింది. గతంలో కేసుల ఛేదన అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. చోరీ కేసుల రికవరీ అంతంత మాత్రంగానే ఉండేది. ఇక్కడ పనిచేసిన కొందరు మొద్దునిద్రలో ఉండేవారన్న విమర్శలు ఉండేవి. పెండింగ్ కేసులు ఎక్కువగానే ఉండేవి. జిల్లాలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన యువ ఐపీఎస్ అధికారి కేవీ మహేశ్వరరెడ్డి మొదటిగా కేసుల ఛేదనపై దృష్టి సారించారు. పలుమార్లు సీసీఎస్‌కు వెళ్లి పెండింగ్ కేసులపై సిబ్బందితో సమీక్షించారు. మొద్దునిద్రలో ఉన్న కొంతమందిని, లాంగ్‌స్టాండ్‌లో ఉన్న వారిని, పాస్‌పోర్టుపై ఇక్కడకు వచ్చిన వారిని పక్కకు తప్పించి సమర్థులైన వారిని నియమించారు. దీంతో పెండింగ్ కేసులు పరిష్కరించాలని, చోరీ కేసులకు సంబంధించి రికవరీలు వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతో అక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి సత్ఫలితాలు సాధించారు. చోరీలు చేసి పక్క రాష్ట్రాల్లోకి పారిపోయిన వారిని పట్టుకుని మరీ న్యాయ స్థానం ముందు నిలబెట్టారు. సుమారు 1200కుపైగా పెండింగ్ కేసులు ఉండగా, ప్రస్తుతం అవి 250 వరకూ తీసుకొచ్చారు. నిత్యం సీసీఎస్‌లో కేసుల పరిష్కారంపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి దృష్టి సారిస్తుండడం అభినందనీయం.

## శ్రద్ధాంజలి

మంచితనానికి మారుపేరుగా నిలిచి,
అనుక్షణం కుటుంబ శ్రేయస్సు కోసం
పాటుపడిన మీరు భౌతికంగా
మమ్ములను విడిచి వెళ్ళినా.....
మీ గత స్మృతులు మా ముందు కదలాడుతున్నాయి.
మీరు లేని లోటు తీర్చలేనిది.
మీ ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...
బాధా తప్త హృదయాలతో....

**శ్రీ వడ్డి శంకరరావు గారు**
జననం : 04.08.1941 నిర్యాణం : 03.03.2025

| కుమార్తెలు | - | అల్లుళ్లు |
|---|---|---|
| డి. అరుణ | - | డి. నరేంద్ర |
| బి. లక్ష్మి | - | బి.లక్ష్మీనారాయణ |
| ఎం.సునీత | - | ఎం.మాధవరావు |
| బి.శోభారాణి | - | బి.శ్రీనివాసరావు |
| టి.రోజా | - | టి. దైవకుమార్ |

భార్య : కస్తూరి

కుమారుడు - కోడలు :
వడ్డి రామకృష్ణ - పుష్పలత

మరియు మనుమలు, మనుమరాళ్లు

పెద్దకర్మ: తే 15-03-2025 దిన మందస పట్టణంలోని మా స్వగృహం నందు జరుపబడును

జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 15-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 275 పేజీలు: 4 వెల: రూ.7

# ప్రకాష్ బుక్ షాప్‌పై..
# అక్రమ నిర్మాణం




- ✳ ప్లాన్‌కు తిలోదకాలు
- ✳ పగలు, రాత్రి తేడా లేకుండా నిర్మాణం
- ✳ వెనుకుండి నడిపిస్తున్న కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు
- ✳ కాసులిస్తే అక్రమం.. సక్రమంగా మారుస్తున్న అధికారులు

**శ్రీకాకుళం, మార్చి 14 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని చిన్నబజార్‌లో ఉన్న ప్రకాష్ బుక్ షాప్ భవనంపై అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారు. గతంలో తీసుకున్న ప్లాన్‌కు.. ఇప్పుడు నిర్మిస్తున్న భవన నిర్మాణానికి ఎక్కడ కూడా పొంతన కుదరడం లేదు. ప్లాన్‌కు వ్యతిరేకంగా, కమర్షియల్ ఏరియాలో జి ప్లస్ టు బిల్డింగ్‌పై అదనంగా అంతస్తు నిర్మిస్తున్నా నగరపాలక సంస్థ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పేదోడు నిబంధనలు లేకుండా కడితే ఆఘమేఘాలపై వచ్చి శ్లాబ్‌కు కన్నం పెట్టే టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదు. అయితే ఓ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్, ఓ అసిస్టెంట్ సిటీ ప్లానర్ అండతోనే దర్జాగా భవన నిర్మాణం జరుగుతోందని కొందరు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. నగరపాలక సంస్థలోని కొందరు అధికారులకు కాసులు కురిపిస్తే అక్రమాన్ని సక్రమం చేసేస్తుంటారన్న విమర్శలు కూడా లేకపోలేదు. అక్రమ నిర్మాణంపై ఎవరైనా ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చామని, అపరాధ రుసుం విధిస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఈ భవనం జోలికి వెళ్లకుండా రాత్రిపగలు తేడా లేకుండా నిర్మాణాన్ని భవన యజమానులు చేపడుతున్నారు. ఇకనైనా నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి ఈ భవన నిర్మాణంపై దృష్టి సారించి, వెనుకుండి నడిపిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జగన్‌మోహన్‌ను సన్మానించిన డీఎస్పీ

**వంగర, మార్చి 14 (వార్త):** వంగర మండలం కింజంగి గ్రామానికి చెందిన కళింగ శ్రావణి తన ఇద్దరు పిల్లలతో మడ్డువలస ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన తెలిసింది. ఇందులో తల్లి కళింగ శ్రావణి ఆమె కుమారుడు సిద్దు ప్రాణాలను కాపాడిన సంగాం గ్రామానికి చెందిన జెన్నీ జగన్ మోహన్ ను చీపురుపల్లి డి.ఎస్.పి ఎస్ రాఘవులు, రాజాం రూరల్ సిఐ హెచ్ ఉపేంద్రరావు, ఎస్సై షేక్ శంకర్ శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.



# కోటబొమ్మాళిలో అచ్చెన్న ప్రజా దర్బార్

**కోటబొమ్మాళి, మార్చి 14 (వార్త):** ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. వీటిపై సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. సాగు, తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందాయి. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హత ఉన్న వారికి



నూతన ఫించన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మాజీ శాసనసభ్యుడు కలమట వెంకట రమణ, పిఎసిఎస్ మాజీ అధ్యడుడు కింజరాపు హరి వర ప్రసాద్, బగాది శేషు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హాజరైన అధికారులు నీటిపారుదల, రహదారులు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### విధులు సక్రమంగా నిర్వహించాలి

విధులు సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో ఆ మండలానికి చెందిన 10 పంచాయతీలకు నూతనంగా నియమించిన క్షేత్ర సహాయకులకు నియామక పత్రాలు అందజేశారు.

# పలాసలో నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పలాస, మార్చి 14(వార్త):** పలాస మునిసిపాలిటీలో 90 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పలు అధికారిక, అనధికారిక అధికారిక ప్రారంభోత్సవాలకు మంత్రులు హాజరు కానున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వెల్లడించారు. శుక్రవారం పలాస టిడిపి కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విచ్చేయుచున్నారు. పలాస డివిజన్ డి.ఎస్.పియం వెంకట అప్పారావు , రెవెన్యూ డివిజన్ ఆర్ డి ఓ గ్రంధి వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు, సిఐ పి సూర్యనారాయణ, ఎస్ఐలతో ఆమె పలు కార్యక్రమాల గురించి చర్చించారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతిభాపోటీ పరీక్షకు అనూహ్య స్పందన

**వంగర, మార్చి 14(వార్త):** ఏపీ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో శుక్రవారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. వంగర, రాజాం, రేగిడి, సంతకవిటి మండలాల పలు పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 7,8, తరగతుల విద్యార్థులకు సీనియర్ విభాగంలో నిర్వహించిన పరీక్షలో వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థి 100 మార్కులకు 78 మార్కులు సాధించి బి దుర్గాప్రసాద్ ప్రథమ స్థానం సాధించాడు. భాగెంపేట ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన బార్గవ్ నాయుడు ద్వితీయ స్థానం పి మహిధర్ ఎం చైతన్య తృతీయస్థానం సాధించారు. జూనియర్ విభాగం లో 4,5,6 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో లక్ష్మింపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన బి. బార్గవ్ ప్రథమ స్థానం .. వివేక్



మాస్టర్ మైండ్స్ పాఠశాల కు చెందిన గొండెల డిసౌజ్ ద్వితీయ స్థానం వారణాశి వర్షిణి తృతీయస్థానం సాధింఎవరు. ఏపి ఇనిస్టిట్యూట్ ఉపాధ్యాయులు కన్న బాబు, ప్రసన్న, తిరుపతిరావు షీల్డ్‌లు, మెడల్స్ బహుమతులు అందజేశారు. వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ బి ఈశ్వరరావు, వివేక్ మాస్టర్ మైండ్స్ యాజమాన్య సభ్యులు కడగల పారినాయుడు ఎం నేతాజీ, పలు గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు విశాలాక్షి, హరి బాబు, సంతోష్‌సింగ్, శ్రీనివాసరావు, దాలినాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జీవ వైవిధ్యంతోనే మానవ జాతి మనుగడ

**పలాస, మార్చి 14 (వార్త):** జీవ వైవిధ్యం తోనే మానవ జాతి మనుగడ అని జిల్లా వినియోగదారుల క్లబ్బుల మాస్టర్ ట్రైనర్ ఎల్.వెంకటాచలం అన్నారు. తీవ్రమైన వాతావరణం జీవితాలను, జీవనోపాధిని దెబ్బతీస్తోందన్నారు. జీవవైవిధ్య నష్టం, కాలుష్యం గ్రహం, మానవ ఆరోగ్యానికి పెరుగుతున్న ముప్పును కలిగిస్తున్నాయి. ఈ సంక్షోభాల ప్రభావం పర్యావరణ పరంగా మాత్రమే కాదు, ఆర్థికంగా, సామాజికంగా కూడా ఉందని, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డి జి) వైపు పురోగతిని దెబ్బతీస్తోందని స్పష్టంగా తెలుస్తుంది. మనం తినే విధానం, మనం ప్రయాణించే విధానవం మనం కొనుగోలు చేసే మరియు ఉపయోగించే ఉత్పత్తులు, సేవలలో ప్రాథమిక మార్పులు చేయవలసి ఉంటుంది. వినియోగదారుల కోసం స్థిరమైన, ఆరోగ్యకరమైన ఎంపికలను మరింత అందుబాటును, ప్రజలకు, గ్రహం కోసం స్థిరమైన జీవనశైలిని అందించడం ముఖ్యమన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా, స్థిరమైన జీవన శైలికి, న్యాయమైన పరివర్తన కోసం ఐక్యమవుదాం అన్నారు. స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన కోసం కృషి చేయాలి. ఆహారం, నీరు, శక్తి, చలనశీలత, వినియోగ వస్తువులు, గృహనిర్మాణం, ఆర్థికం విశ్రాంతి వంటి ప్రధాన రంగాలలో స్థిరమైన జీవనశైలిపై దృష్టి పెట్టాలన్నారు. .





## జీడిలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**ఎల్ఎన్ పేట, మార్చి 14(వార్త):** మండలంలోని కొత్త బాలేరు గ్రామంలో జీడి,మామిడి పై చైతన్య పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యం లో ఉద్యాన శాఖ సహకారంతో జీడిమామిడి లో యాజమాన్య పద్ధతులు పై శిక్షణ కార్యక్రమం జరిగింది జీడిమామిడి తోటల్లో సందర్శన చేసి రైతులకు తేయాకు దోమ, కాండం తొలుచు పురుగు మరియు ఇతర పద్ధతులు పై తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె వి కె సైంటిస్ట్ హరికుమార్ , హెచ్ ఓ.అయంతి కుమారి, హెచ్ ఇ ఓ.తిరుపతిరావు, వి హెచ్ ఏ.విమల, చైతన్య, ఎఫ్ పిఓ ప్రతినిధులు, ఐటీసీ ప్రవీణ్, వెలుగు సి ఎఫ్.ధర్మారావు, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైన్ ఢీకొని రిక్షా కార్మికుడి మృతి

**ఇచ్ఛాపురం, మార్చి 14 (వార్త):** స్థానిక ఎం.తోటూరు వద్ద ట్రైన్ ఢీ కొని బేల్లుపడా కాలనీ కి చెందిన ఆసి బైరి రెడ్డి ( 50) అనే రిక్షా కార్మికుడు మృతి చెందినట్లు పలాస జి అర్ పి ఎఫ్ ఎస్ ఐ షరీఫ్ చెప్పారు. పట్టాలు దాటుతుండగా పూరి నుంచి తిరుపతి వెళ్తున్న ట్రైన్ ఢీ కొనడం తో మృతి చెందాడని చెప్పారు.



## 20న తపాల అదాలత్



**శ్రీకాకుళం, మార్చి 14 (వార్త):** శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలోని తపాల వినియోగదారులు వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యలు పరిష్కరించు నిమిత్తం ఈ నెల 20న మధ్యాహ్నం 2 గంటలకి సూపరింటెండెంట్ వారి కార్యాలయం, రెల్ల వీధి, ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ దగ్గర, శ్రీకాకుళం నందు తపాల అదాలత్ నిర్వ హించబడునని సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీస్ వి హరిబాబు ఒక ప్రక టనలో తెలిపారు. తపాల సేవలకు సంబంధించిన ప్రత్యేక వ్యక్తిగత ఫిర్యాదులు ఈ అదాలత్ నందు చర్చించబడును. శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలోని తపాల వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు 20వ తేదీ లోగా “తపాల అదాలత్” అనే శీర్షికతో “వి హరిబాబు, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు, శ్రీకాకుళం పోస్టల్ డివిజన్–శ్రీకాకుళం 532001” అనే చిరునామకు పంప వలేను, గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. ఫిర్యాదులు వ్యక్తిగతంగా కూడా తీసుకొని అదాలత్‌కు హాజరు కావొచ్చు. ఆర్థిక అవకతవకలు సంబందించిన విషయములపై ఫిర్యాదులు తీసుకోబడవు.

## నేటి నుంచి ఒంటిపూట బడులు

**- ఏప్రిల్ 24 వరకూ వర్తింపు**

**-పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు**

**వంగర, మార్చి 14(వార్త):** ఈ నెల 15 నుంచి ఏప్రియల్ నెల 24 వరకూ పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు కొనసాగ నున్నాయి.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వఅదేశాలు మేరకు జిల్లా విద్యా శాఖాధికారి మండల విద్యా శాఖాధికారులకు, పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేశారు. వేసవి తీవ్రత పెరుగుతోంది. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఒంటి పూట బడుల పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టైమింగ్స్ వెల్లడించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 24 వరకు ఒంటి పూట బడులు కొన సాగనున్నాయి. ఆ తరువాత జూన్ 12 వరకు వేసవి సెలవులు కొనసాగనున్నాయి.

పదో తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం ఒంటిపూట బడుల సమయాలు వేరుగా ఉన్నాయి. అన్ని పాఠశాలలకు ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు. ఈ మేరకు పాఠశాల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు. దీంతో, వేసవి సెలవుల వరకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు.

ఏపీలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలకు రోజురోజుకూ ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ,ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు మాత్రమే నిర్వహిస్తారు. ఏపీలో ఉదయం 7.45 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న బడుల్లో మధ్నాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించేలా విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో 52 అన్నిరకాల స్కూల్స్ ఉన్నాయి. ఇందులో 3887 మంది విద్యార్థులు ఉన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కేసుల తొలగింపుపై ఉద్యోగుల హర్షం

**కోటబొమ్మాళి, మార్చి 14 (వార్త):** నీరు చెట్టు పనుల్లో అవకతవకలు జరిగాయని నీటిపారుదల శాఖలో వివిధ స్థాయిల ఉద్యోగులపై గత ప్రభుత్వం విజిలెన్స్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని, తమపై కేసులు పెట్టారని, ఐదేళ్లుగా ఇబ్బందులు పడ్డామని, తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేయడం ఆనందకరమని ఉద్యోగులు తెలిపారు. చేశారు. శుక్రవారం వారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గసమావేశంలో ప్రవేశపెట్టి కేసులు ఎత్తివేసే విధంగా మంత్రి కృషిచేశారని వివరించారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్లో నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న వివిధ స్థాయి ఉద్యోగులంతా మంత్రివర్యులను కలిసి మంత్రి గారి కృషి కారణంగా కేసులన్నీ ఎత్తివేసారని ఈ సందర్భంగా వారంతా మంత్రి వర్యులకు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ ఉద్యోగులు లోకేష్, శ్రీనివాసరావు తదిరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ స్థాయిలో 386 మందికి ఉపశమనం కలిగిందని మంత్రికి వివరించారు. జిల్లాలో 26 మంది ఉన్నారని వివరించారు.



## ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థి ప్రతిభ

**మందస, మార్చి 14(వార్త):** నాతుపురం బొడ్లూరు గ్రామానికి చెందిన బొడ్డు షణ్ముఖరావు ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి, ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించాడు. అమరావతిలో నిర్వాహకుల నుంచి ప్రశంసా పత్రం, మెడల్ అందుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడని ఉపాధ్యాయుడు దాసరి ఈశ్వరరావు తెలిపారు. ఈ విజయంపై ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు, తల్లిదండ్రులు బొడ్డు జీవన రావు, మోహిని, ఉద్దాన ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం



**పలాస, మార్చి 14(వార్త) :** ఇఫ్తార్ విందులో పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ జామియా మసీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును రాష్ట్ర పార్లమెంటరీ ముస్లిం మైనారిటీ కమిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ విందులో ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎంతో మెజారిటీతో గెలిపించిన ముస్లిం సోదరులకు అండగా ఉంటానన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాశీబుగ్గ జామియా మసీద్ ప్రెసిడెంట్ ఎస్ కే భాష, సెక్రటరీ ఎస్.కె బషీర్, టిడిపి నాయకులు లోడగల కామేశ్వరరావు, పీరుకట్ల విట్టల్, బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పొలాల్లో ఏనుగుల తిష్ట



**కొత్తూరు, మార్చి 14 (వార్త):** కొత్తూరు మండలంలో మూడు రోజులగా వంశధార నదీ పరీవాహక ప్రాంతాల్లో నాలుగు ఏనుగుల గుంపు తిరుగుతూ రైతన్నలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మొక్కజొన్న, చెరుకు,అరటి, వేరుసెనగ పంటలను నాశనం చేస్తున్నాయి. దీని వలన రైతులు చేసేదేమి లేక లబోదిబోమంటున్నారు. పోలీసు, ఫారెస్ట్, రెవిన్యూ సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తూరు మండల తహసీల్దార్ రవిచంద్ర వంశధార నదీ పరివాహక ప్రాంతాలైన వసప, కుంటిభద్ర, సిరుసువాడ, నివగాం,మాతల గ్రామ ప్రజలు పొలాలకు,తోటలకు వెళ్ళేటపుడు పరిసర ప్రాంతాలను జాగ్రత్తగా గమనించి అటువైపుగా వెళ్ళాలని హెచ్చరికలు జారీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

**కొత్తూరు, మార్చి 14 (వార్త):** కొత్తూరులోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, షిర్డీ సాయినాదుని సన్నిధానం వద్ద అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. అభిషేకాలు వేదమంత్రాలతో ఆ స్వామి వారికి పూజలు ఘనంగా జరిపారు. తిరువీధుల్లో స్వామివారిని ఊరేగించారు. హరిదాసు కోనేరులో స్వామివారికి చక్ర తీర్థ స్నానంనిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో కొత్తూరు ప్రజలు, భక్తులు చక్ర తీర్థ స్నానాలకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా అధిక సంఖ్యలో హాజరయ్యారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి 18 వ పడి మెట్ల పూజ పడిపూజ ఘనంగా దేవుని భజన పాటలతో దేవస్థానం పురోహితులు ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పలాస, మార్చి 14(వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద, బడుగు వర్గాల అభివృద్ధి కోసం నిత్యం పాటు పడుతున్నారని, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఈ మేరకు పలా స లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 9 లక్షల 75 వేలు రూపాయలు చెక్కులను బాధితులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తు సీఎంఆర్ఎఫ్ నిధులతో సీఎం చంద్రబాబు ఎంతో మందిని కాపాడుతున్నారని - ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులు.. కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి నిబద్ధతకు నిదర్శనమన్నారు. మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. అనారోగ్య బారిన పడి ఆర్థికంగా చితికి పోయి కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి పలాస నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 8 మందికి గాను 15లక్షల 59వేలు రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఇచ్చి ఆదుకున్నారన్నారు.

కార్యక్రమంలో మండల, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఆనందోత్సాహాల నడుమ హోలీ



**పలాస, మార్చి 14(వార్త):** చిన్న పెద్ద తేడా లేకుండా జరుపుకునే పండుగ చెప్పొచ్చు హోలీ పండుగ చెప్పొచ్చు. శుక్రవారం పలాస కాశీబుగ్గ జంట పట్టణంల తోపాటు ఫుల్ ప్రాంతాల్లో హోలీ పండుగ జరుపుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా వృద్ధులు, చిన్న పెద్ద, పిల్లల సైతం హోలీ పండుగ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. హోలీ పండుగ అంటే హిరణ్యకశిపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడు అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోలిక ఈ మంటలలో దహనమయ్యింది కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు. ఆంధ్ర ప్రదేశ్లో హోలిక దహన్‌ను కామ దహనం అని అంటారు.పిల్లలు ఒకరిపై ఒకరు గులాల్‌ను పిచికారీ చేస్తారు, అయితే పెద్దలు తమ ముఖాలపై అబిర్ (రంగు పొడి) వాడతారు. ప్రజలను శుభ్రం చేయడానికి స్నానం చేయడం, శుభ్రమైన బట్టలు ధరించడం మరియు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను సందర్శించడం. ఆ తర్వాత మీకు హోలీ రుచికరమైన వంటకాలు, డెజర్ట్‌లు మరియు పానీయాలు అందించి ఉత్సాహంగా జరుపుకున్నారు .

### జేసీఐ ఆధ్వర్యంలో

**ఇచ్ఛాపురం, మార్చి 14 (వార్త):** రంగుల పండుగ హోలీని జె సి ఐ ఇచ్ఛాపురం సంస్థ ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలు స్వేచ్ఛానగర్ వద్ద జరిగాయి, ఈ కార్యక్రమంలో సభ్యులు, కుటుంబ సభ్యులు, పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఆటలు, సంగీత ప్రదర్శనలు, నృత్యాలు నిర్వహించబడ్డాయి. రంగుల హరివిల్లు మధ్య అందరూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొనగా, పిల్లలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకలో భాగంగా జేసీఐ సభ్యులు తమ అనుభవాలను పంచుకున్నారు, రంగులు చల్లుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ కాళ్ళ జైదేవ్ మాట్లాడుతూ హోలీ మనకు కొత్త ఆశల్ని, స్నేహబంధాలను పెంపొందించే పండుగ. ఈ వేడుకలో అందరూ కలిసికట్టుగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ముఖ్య పాత్ర పోసించిన జోన్ కోఆర్డినేటర్ షణ్ముఖ్‌కి అభినందనలు తెలిపారు.



# చేతి వృత్తులపై విద్యార్థులకు అవగాహన



**మందస, మార్చి 14(వార్త):** అంతరించిపోతున్న హస్తకళలను ఎవరూ పట్టించుకోవడంలేదు. కానీ, మందస మండలంలోని కుంటికోటలో గల కె.నారాయణ హైస్కూలు ఆధ్వర్యంలో చేతివృత్తులపై అవగాహన కల్పించడానికి విహారయాత్రకు బదులుగా హస్తకళలపై విజ్ఞానయాత్ర చేయించి, విద్యార్థులకు చైతన్యం కల్పించారు. తమ, తమ వృత్తులను చూడడానికి వచ్చిన విద్యార్థులను చూసి, ఆయా వృత్తిదారులు సంతోషపడగా.. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బతికి ఉన్న చేతివృత్తులతో జీవనం సాగిస్తున్న కుటుంబాలను చూసిన విద్యార్థులు వారి స్థితిగతులు తెలుసుకుని, అవగాహన పెంచుకున్నారు. వినూత్నంగా ఆలోచించి, అమలు చేసే కె.నారాయణ హైస్కూలు యాజమాన్యం ప్రతీ ఏటా ఏదో ఒక కొత్తదనంతో విద్యార్థులను చైతన్యపరుస్తునే ఉంటుంది. మందస మందస మండలంలోని భైరిసారంగపురంలో విద్యార్థులకు కుంటికోటలోని కె.నారాయణ హైస్కూల్ 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ వెళ్లారు. ఈ ప్రయాణం విద్యార్థులకు సంప్రదాయ హస్తకళలు, చేతివృత్తుల ప్రాముఖ్యతను ప్రత్యక్ష అనుభవం ద్వారా అర్థం చేసుకునే అవకాశం కల్పించింది. దేవాంగులు మగ్గం పనితనం, వస్త్ర తయారీ ప్రక్రియలను విద్యార్థులు సమగ్రంగా అర్థం చేసుకున్నారు. అక్కడక్కడి నేత కార్మికులు మగ్గం మీద ఏ విధంగా అందమైన డిజైన్లు రూపొందిస్తారో చూసి ఆశ్చర్యపోయారు. ప్రాచీన కళారూపాలను ఎలా సంరక్షించుకోవాలి, వాటి ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకున్నారు. విద్యార్థులు మందసలో మేదరి, కుమ్మరి కళ ఉత్పత్తులు పరిశీలించారు. మట్టితో తయారు చేసే పాత్రలు, అలంకార వస్తువుల తయారీ విధానం గురించి నైపుణ్యంతో కూడిన కళాకారుల ద్వారా వివరమైన అవగాహన పొందారు. వెదురు పనితనం ఎలా చేయబడుతుందో ప్రత్యక్షంగా చూసి నేర్చుకున్నారు. ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థులకు సంప్రదాయ హస్తకళలపై అవగాహన పెరిగి, వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనే బాధ్యతారాహిత్య భావన ఏర్పడింది. ఇటువంటి శిక్షణా యాత్రలు విద్యార్థులకు నూతన పరిశోధనా దృష్టిని కలిగిస్తాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ గుంట రోహిణిశంకర్, డైరక్టర్లు బుద్ధసూర్య, అరవింద్ నారాయణన్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## హెూలీ సంబరం

**శ్రీకాకుళం, మార్చి 14 (వార్త):** హెూలీ సంబరాలు జిల్లాలో అంబరాన్ని తాకాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. యువకులు కేరింతలు కొట్టారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ మునిగితేలియాడారు. కుర్రకారు హుషారుగా పాటలు పాడుతూ డ్యాన్స్ చేశారు. అపార్ట్ మెంటులలో అయితే డీజే సౌండ్ లతో ఆడుతు రంగులు పోసుకుంటు అదరహెూ అనిపించారు.



## కూర్మనాధుని సన్నిధిలో
# కేంద్ర మంత్రి రామ్మోహన్

**శ్రీకాకుళం/గార, మార్చి14(వార్త):** దైవచింతనతో మానసిక ప్రశాంత పొందవచ్చునని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకూర్మం శ్రీ కూర్మనాధుని దేవాలయంలో డోలోత్సవం లో భాగంగా మూడవ రోజైన శుక్రవారం చైత్ర పౌర్ణమి సందర్భంగా ఈ ఉత్సవాల్లో కేంద్ర మంత్రితో పాటు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ దేశంలోనే రెండు ధ్వజ స్తంభాలు కలిగిన ఏకైక దేవాలయం శ్రీకూర్మనాథ క్షేత్రమన్నారు. ఇటువంటి దేవాలయానికి చారిత్రక స్థల పురాణం ఉందని చెప్పారు. దేశంలో ఏకైక దేవాలయం శ్రీకూర్మనాథ క్షేత్రమని చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ శాతవాహన కాలంలో నిర్మించిన ఈ దేవాలయం దేశంలోనే అరుదైన దేవాలయంగా గుర్తింపు పొందింద న్నారు. ఆలయం, పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామ న్నారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి



గురునాధరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే శ్రీకాకుళం రూరల్ మండలం కల్లేపల్లిలోని గౌరీ సమేత మణి నాగేశ్వర స్వామి దేవాలయంలో మహాగణపతి యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు.



## వైభవం.. ఆదిత్యుని డోలోత్సవం

**అరసవల్లి, మార్చి 14 (వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారం డోలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆరున్నర గంట లకు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం ముందుగా ఉషా, పద్మిని, ఛాయా సమేత సూర్యనారాయణ స్వామి ఉత్సవమూర్తులను తిరువీధి మహెూత్సవం నిర్వహిం చారు. అనంతరం చిన్న తోటలో స్వామి వారికి విశేష అర్చనలు, బుక్కా భర్గుండతో, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత తిరిగి ఉత్సవ మూర్తులను



వేదమంత్రాలు, మంగళధ్వనులు మధ్య ఆలయంలోకి తీసుకువచ్చారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో యర్రశెట్టి భద్రాజీ ఏర్పాట్లు చేశారు.

## నేత్రపర్వం.. చక్రతీర్థ స్నానం



### * వంశధారకు పోటెత్తిన భక్తజనం

**హిరమండలం, మార్చి 14 (వార్త):** హిరమండలం మేజర్ పంచాయతీ సుభలాయ్ మెట్ట (తపోగిరి)పైగత మూడు రోజుల నుంచి డోలోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేంకటేశ్వర స్వామికి చక్రతీర్థ స్నానంతో ముగిసింది. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామిని గరుడ వాహనంపై ఆలయ అర్చకులు బృందావన్ పండా, అశేష జనం ఊరేగింపుగా వంశధారకు ఊరేగించి నదిలో స్నానమాచరించారు. హిరమండలం మండలంతో పాటు చుట్టు ప్రక్క గ్రామాలకు చెందిన వేలాది భక్తులు ఈ కార్యక్రమానికి తరలివచాచరు. తపోగిరి కొండ దిగువన మామిడి తోటల్లో వంటలు వండి స్వామి వారికి మొక్కులు చెల్లించి ప్రసాదాలను ఆరగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండకుండా కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ ప్రసాద్‌రావు సమక్షంలో హిరమండలం ఎస్ఐ ఎండి యాసీన్ సిబ్బందతో కలిసి బందోబస్తు నిర్వహించారు. డోలోత్సవాలకు సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజలు రావటంతో సుభలాయ్ గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 10వేల మంది అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.


# రియల్ దగా!





* పక్క సర్వే నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసినట్టు గుసగుసలు!
* తప్పుడు డాక్యుమెంట్లతో యజమానుల పేరిట రిజిస్ట్రేషన్
* వెంచర్ నిర్వాహకుడిని నిలదీసిన కొనుగోలుదారులు
* సర్దిచెప్పేయత్నం చేస్తున్న నిర్వాహకులు
* జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్న బాధితులు





**శ్రీకాకుళం, మార్చి 14 (వార్త):** శ్రీకాకుళం నగరానికి సమీపంలో వేసిన ఓ వెంచర్‌లో దగా వెలుగులోకి వచ్చింది. పక్క సర్వే నెంబరు, తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసి వెంచర్ వేసి ప్లాట్స్‌గా మార్చి, కలర్‌ఫుల్‌గా బ్రోచర్లు వేసి నిర్వాహకులు విక్రయించి కాసులు చేసుకుంటున్నారు. తక్కువ ధరకే భూమిని సొంతం చేసుకోండి అంటూ.. కలర్ ఫుల్‌గా బ్రోచర్లను వేసి.. అమాయకులైన ప్రజలను బ్రోకర్ల ద్వారా ఎరవేసి కొనుగోలు చేయిస్తూ నమ్మించి మోసగిస్తున్నారు. తప్పుడు సర్వే నెంబర్లతో.. రిజిస్ట్రేషన్ చేసి మోసం చేసిన ఘనుడు వైఖరి వెలుగులోకి వచ్చింది. వారికి కొందరు రెవెన్యూ అధికారుల అండదండలు కూడా ఉన్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో పేరున్న ఓ రియల్ ఎస్టేట్ కంపెనీ తక్కువ ధరకే భూములు కొని.. వాటిని ప్లాట్స్ రూపంలోకి మార్చేసి ఆ భూమిని ఇంతవరకు భూ యజమాని రిజిస్ట్రేషన్ చేయకుండానే... భూమిని ప్లాట్స్ గా చూపించి ప్రతి ఒక్క కస్టమర్ దగ్గర సుమారుగా పది నుంచి 15 లక్షల వరకు 300 లకు పైగా పక్క సర్వే నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసినట్టు సమాచారం! ఈ విషయం తెలియని ఎంతోమంది కస్టమర్లు భూమి తన పేరునే ఉందనుకొని.. భ్రమలో ఉన్నారు. ఈ విషయం బయటకు పొక్కక ముందే భూ యజమానితో లావాదేవీలు చేసుకున్నట్టు తెలిసింది. వెంచర్లు వేసి సుమారుగా 200 పైగా ప్లాట్స్ అమ్మకాలు ప్రారంభించి.. జోరుగా అమ్మకాలు జరిపి వాటికి రిజిస్ట్రేషన్ చేయకుండా కొన్ని రోజులు కాలయాపన జరిపినట్టు సమాచారం. అంతటితో ఆగని కొంతమంది రిజిస్ట్రేషన్స్ చేయమని సంబంధిత ప్లాట్స్ యజమానులు గొడవ చేయడంతో సంస్థ పేరు మీదన రిజిస్ట్రేషన్స్ చేయకుండా.. యజమాని గుట్టు చప్పుడుగా రిజిస్ట్రార్ కార్యాలయంలో మేనేజ్ చేసి దొంగ రిజిస్ట్రేషన్స్ చేసినట్టు సమాచారం! ఈ విషయం బయటకు పొక్కడంతో కొంతమంది ప్లాట్స్ కొన్న యజమానులు కోర్టును ఆశ్రయించినట్టు కూడా తెలుస్తుంది.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546